సాక్షి
తిరుపతి
బుధవారం ׀ 22 ׀ ఫిబ్రవరి ׀ 2023



బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.58,190
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,196
వెండి:	
హోల్‌సేల్ ధర (కిలో)	రూ.67,900
రిటైల్ వెండి గ్రాము	రూ.69.90

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	34	17
చిత్తూరు	34	17
తిరుమల	31	13
గూడూరు	34	19
నగరి	35	18



పేదల భూముల్లో 'పచ్చ' గద్దలు

టీడీపీ నేతల కబంధ హస్తాల నుంచి తమ భూములను కాపాడాలని తమ భూములను కాపాడాలని నగరి మండలంలోని ఓజీ కుప్పం రైతులు వేడుకుంటున్నారు.

- 8లో

న్యూస్‌రీల్

శ్రీకాళహస్తీశ్వరునికి సారె సమర్పణ



సారె అందజేస్తున్న అధికారులు

శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరునికి మల్లం గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం తరఫున మంగళవారం సారె సమర్పించారు. వారికి ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు స్వాగతం పలికారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద సారెను వేదపండితులకు అందజేశారు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ చైర్మన్, చిల్లకూరు సాయిరెడ్డి, ఈఓ శశాంక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆర్‌ఏఆర్‌ఎస్‌లో జాతీయ సదస్సు

తిరుపతి ఎడ్యుకేషన్ : ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం(ఆర్‌ఏఆర్‌ఎస్) ఆధ్వర్యంలో ఎస్వీ వెటర్నరీ ఆడిటోరియంలో ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు 'కోస్తా ప్రాంతంలో వ్యవసాయ పర్యావరణ స్థితిస్థాపకతను పెంపొందించుట' అనే అంశంపై 13వ జాతీయ స్థాయి సదస్సు నిర్వహించనున్నారు. ఆ మేరకు ఆర్‌ఏఆర్‌ఎస్ రీసెర్చ్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో కోస్తా, తీర ప్రాంతాల్లో వ్యవసాయం, వ్యవసాయ ఉత్పాదకతలో ఎదురయ్యే సమస్యలపై చర్చించనున్నట్టు తెలిపారు.

పూణెలో పరాగ్ డెయిరీ సందర్శన




డెయిరీని పరిశీలిస్తున్న టీటీడీ జేఈఓ

తిరుపతి రూరల్: దేశీయ గో జాతులను అభివృద్ధి చేసి తిరుమలలో శ్రీవారి ఆలయానికి రోజువారీ అవసరమయ్యే పాలు, పెరుగు, నెయ్యి సొంతంగా తయారు చేసుకోవడానికి టీటీడీ కార్యాచరణకు దిగింది. దేశంలోని అత్యుత్తమ దేశీయ గోశాలలు, డెయిరీల పనితీరును పరిశీలిస్తోంది. అందులో భాగంగా జేఈఓ సదాభార్గవి నేతృత్వంలో చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ వెంకటనాయుడు బృందం మంగళవారం పూణెకు సమీపంలోని మంచార్‌లో పర్యటించింది. ఆ గ్రామంలో ఉన్న పరాగ్ డెయిరీకి చెందిన భాగ్యలక్ష్మి డెయిరీ ఫామ్‌ను పరిశీలించారు. ఈ డెయిరీలోని గోజాతుల ద్వారా అత్యధిక పాల ఉత్పత్తికి అనుసరిస్తున్న విధానాలను తెలుసుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తక్కువ మంది సిబ్బందితో మంచి ఫలితాలు సాధిస్తున్న తీరును అధికారుల బృందం అధ్యయనం చేసింది. యంత్రాల సాయంతో ఒకేసారి 50 గోవుల నుంచి పాలు పితికే విధానాన్ని పరిశీలించారు. డెయిరీ నిర్వహణ, సాంకేతిక వ్యవస్థ, ఖర్చు తదితర వివరాలన్నింటితో తమకు ఒక నివేదిక అందించాలని జేఈఓ కోరారు.


లైంగిక వేధింపుల నివారణపై అవగాహన నేడు

తిరుపతి ఎడ్యుకేషన్: ఉన్నత విద్యాసంస్థల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ అనే అంశంపై బుధవారం ఉదయం 11గంటలకు ఎస్వీయూలోని శ్రీనివాస ఆడిటోరియంలో అవగాహన కార్యక్రమం జరగనుంది. ఆ మేరకు ప్రొఫెసర్ ఎన్.సావిత్రమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రీన్ 'స్కూల్స్'



నారాయణవనం..



రామచంద్రాపురం..

నారాయణవనం/రామచంద్రాపురం: గ్రీన్ స్కూల్ ప్రోగ్రాంలో నారాయణవనం బాలికోన్నత పాఠశాల, రామచంద్రాపురం మండలంలోని కమ్మకండ్రిగ ఉన్నత పాఠశాలలకు జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ కో–ఆర్డినేటర్లు శ్యామలత , నీలకంఠ అవార్డులు స్వీకరించినట్టు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు వాగ్దేవి, శశికళ తెలిపారు. వారు మాట్లాడుతూ పర్యావరణ మార్పులు, మొక్కల ఆవశ్యకత, జీవనశైలిపై చెట్ల ప్రభావం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నేషనల్ గ్రీన్‌కోర్(ఎన్‌జీసీ), సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాల తిరుపతి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు.



స్వామి,అమ్మవార్ల కల్యాణం జరిపిస్తున్న ఆలయ వేదపండితులు



పెళ్లికొడుకు అలంకరణలో పూజలందుకుంటున్న శివయ్య



అమ్మవారికి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భవుని వైభోగం

ముక్కోటి దేవతలు మురిపెంగా చూస్తుండగా.. ప్రమథ గణాలు పర్యవేక్షిస్తుండగా.. చతుర్ముఖుడు పౌరోహిత్యం వహించగా.. వైకుంఠనాథుడు కన్యాదాతగా వ్యవహరించగా.. దక్షిణ కైలాస క్షేత్రంలో లయకారుడు వరుడిగా.. జగజ్జనని వధువుగా.. ఆకాశమే పందిరిగా.. భూలోకమే పీఠంగా.. సమస్త జీవకోటి సాక్షిగా.. కనులపండువగా ఆదిదంపతులు ఒక్కటయ్యారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వరుని కల్యాణ వేడుకను వేదపండితులు కమనీయంగా నిర్వహించారు. అపురూప ఘట్టాన్ని వీక్షించి భక్తజనులు తరించారు.

- శ్రీకాళహస్తిలో నేత్రపర్వంగా శివపార్వతుల కల్యాణం
- దేవుడి పెళ్లినాడే వివాహం చేసుకున్న 63 జంటలు
- నూతన వధూవరులకు తాళిబొట్లు, వస్త్రాలు పంపిణీ చేసిన మంత్రి, ఆలయ చైర్మన్

తొట్టంబేడు(శ్రీకాళహస్తి రూరల్): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన దేవుడి పెళ్లి తంతును ఆలయ వేదపండితులు ఆగమోక్తంగా నిర్వహించారు. పట్టణంలోని పెళ్లిమండపం వద్ద నడివీధిలో పెళ్లిపీటలేసి.. స్వామి, అమ్మవార్ల తరఫున పినపెద్దల సమక్షంలో పెళ్లితంతును పూర్తి చేశారు. అనంతరం నూతన వధూవరులైన స్వామి, అమ్మవార్లు పురవీధుల్లో ఊరేగుతూ ఆలయానికి వేంచేశారు. అంతకుముందు స్వామి, అమ్మవార్ల అలకలు.. బుజ్జగింపులు.. పెళ్లి ఒప్పందాల ఘట్టాన్ని అర్చకపండితులు రక్తికట్టించారు.

అలకలు..బుజ్జగింపులు

అలకలు, బుజ్జగింపులు మానవుల్లోనే కాదు.. దేవతల్లోనూ ఉంటాయని పురాణాల్లో పలు సంఘటనలున్నాయి. రోజూ పక్కన గంగమ్మతో ఉండే పరమేశ్వరుని వివాహం చేసుకోవడానికి జ్ఞానప్రసూనాంబ అంగీకరించదు. ఇందుకు ఆమె తండ్రి పర్వతరాజు కూడా మద్దతుగా నిలవడంతో.. చివరకు చండికేశ్వరుడు తన చాతుర్యంతో పర్వతరాజును మెప్పించి వివాహానికి అంగీకరింపజేస్తాడు. స్వామివారికి పార్వతీదేవినిచ్చి వివాహం జరిపించాలని చండికేశ్వరుడు పర్వతరాజును కోరగా గంగాదేవితో ఊరేగుతున్న ఆయనకు తన కుమార్తెతో ఎలా వివాహం జరిపించాలని ప్రశ్నించిన ఘట్టం ఆద్యంతం రక్తికట్టింది. ఈ ఆసక్తికర సంఘటన సోమవారం అర్ధరాత్రి తర్వాత శ్రీకాళహస్తిలో చోటుచేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున 3గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం నేత్రపర్వంగా జరిగింది. స్వామివారు గంగాదేవి, స్కందుడు (సుబ్రహ్మణ్యస్వామి)తో కలిసి గజ వాహనంపై పెళ్లి మండపానికి వేంచేయగా.. జ్ఞానప్రసూనాంబ మాత్రం సింహ వాహనంలో ఒంటరిగా నేత్రహావీధిలోనే నిలిచిపోయారు. ఈ క్రమంలో అర్చకులు కల్యాణోత్సవం సందర్భంగా గంగాదేవి కన్పించకుండా పూలతో కప్పి ఉంచారు. తర్వాత పర్వతరాజు వివాహానికి అంగీకరించడంతో పార్వతీదేవి కల్యాణ మండపానికి చేరుకుంటారు. అనంతరం స్వామి, అమ్మవారి కల్యాణాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివాహం అనంతరం పలువురు భక్తులు స్వామి, అమ్మవార్లకు చదివింపులు చదవించారు. కార్యక్రమంలో మంత్రి ఆర్కే రోజా దంపతులు, చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఎమ్మెల్యే కుమార్తె పవిత్రరెడ్డి, ఈఓ కేవీ సాగర్‌బాబు, ఆర్డీఓ రామారావు, సహస్ర అవధాని మాడుగుల నాగఫణిశర్మ, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



నూతన వధూవరులకు తాళిబొట్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి ఆర్కే రోజా దంపతులు, ఆలయ చైర్మన్

ఒక్కటైన 63 జంటలు

స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం సందర్భంగా 63 జంటలు ఒక్కటయ్యాయి. బ్రహ్మ ఘడియల్లో స్వామి,అమ్మవార్ల కల్యాణానికి నిర్ణయించిన సుముహూర్తాన నూతన వధూవరులు పెళ్లి చేసుకుని.. కొత్త జీవితంలోకి అడుగుపెట్టారు. వారికి మంత్రి ఆర్కే రోజా, ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈఓ సాగర్ బాబు చేతుల మీదుగా నూతన వస్త్రాలు, తాళిబొట్లు పంపిణీ చేశారు.

ఘనంగా ఊరేగింపు

నూతన వధూవరులైన స్వామి, అమ్మవార్ల ఊరేగింపు మంగళవారం ఉదయం నేత్రపర్వంగా సాగింది. తెల్లవారుజామున కల్యాణం జరిగిన తర్వాత స్వామి, అమ్మవార్లు ఆలయానికి వేంచేశారు. అనంతరం కొద్దిసేపటి తర్వాత తిరిగి ఎద్దుల బండ్లపై పురవీధుల్లో ఊరేగుతూ కనువిందు చేశారు.

వేడుకగా సభాపతి కల్యాణం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రి శ్రీకాళహస్తీశ్వరాలయంలో శ్రీసభాపతి కల్యాణం వేడుకగా జరిగింది. శివకామసుందరి సమేత నటరాజస్వామి ఉత్సవమూర్తుల వివాహాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అచ్యుతరాయలు మండపంలో పూజారులు, వేదపండితులు సంప్రదాయబద్ధంగా వివాహం జరిపించారు.

నేడు గిరిప్రదక్షిణ

శ్రీకాళహస్తి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో గిరిప్రదక్షిణ అనేది కల్యాణానికి వచ్చిన దేవతలు, రుషులకు వీడ్కోలు పలికే యాత్రగా పురాణాల్లో అభివర్ణించారు. సంక్రాంతిలో కనుమ పండుగ నాడు గిరిప్రదక్షిణ చేసి దేవతలు, రుషులను తమ కల్యాణానికి రావాలని శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత ముక్కంటీశుడు ఆహ్వానిస్తారు. మంగళవారం ఉదయం కల్యాణోత్సవం ముగియడంతో బుధవారం వారిని సాగనంపేందుకు శివయ్య విల్లంబులు ధరించి రుషులు, దేవతలను వారివారి స్థావరాలకు చేర్చేందుకు బయలుదేరనున్నారు.



సిద్ధమైన కొండచుట్టు మార్గం

దీన్నే రుషిరాత్రి అని కూడా అంటారు. ఈ మేరకు ఆలయం తరఫున భక్తులకు తాగునీరు, అన్నదానం, మజ్జిగ పంపిణీ చేయనున్నట్టు ఈఓ సాగర్‌బాబు తెలిపారు. గిరిప్రదక్షణకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఉభయదారుడుగా వ్యవహరించనున్నారు.

కొండచుట్టు మార్గం అభివృద్ధి

రాళ్లు, రప్పలు, ముళ్ల పొదలతో సుమారు 21 కి.మీ మేర ఉన్న గిరిప్రదక్షణ మార్గాన్ని 16 కి.మీ కుదించి అభివృద్ధి చేశారు. ఇందులో రూ.16 కోట్లు వెచ్చించి 9.5 కి.మీ మేర సిమెంట్ రోడ్డు నిర్మించారు.

పుష్పఫల ప్రసాదం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆలయంలో 27 రకాల పుష్పాలు, 9 రకాల పండ్లతో అద్భుతంగా అలంకరించారు. వాటిని తీసి గిరిప్రదక్షిణకు వెళ్లే సమయంలో స్థానికులకు పంచిపెట్టనున్నారు.

బీసీల పక్షపాతి జగనన్న

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల పక్షపాతి అని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఆయన మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పదవి ఇచ్చిన జగనన్నకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వన్నెకుల క్షత్రియులను ఏకతాటిపై తెచ్చి వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు వన్నెకుల క్షత్రియులకే కట్టబెట్టడం దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదన్నారు. బీసీల పార్టీగా చెప్పుకునే టీడీపీ 30 ఏళ్లు బీసీలను వాడుకుని కరివేపాకులా తీసిపారేసిందని, అందులో తాను కూడా ఒకడినని ఆవేదన చెందారు. అనంతరం ఆయన శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. బీసీ నాయకులు బుజ్జిరెడ్డి, పెరుమాళ్‌రెడ్డి, కంఠా ఉదయ్, భరత్‌కుమార్‌రెడ్డి, కృష్ణా, మునికృష్ణ, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ అభ్యర్థి సిపాయి సుబ్రమణ్యంను సత్కరిస్తున్న వన్నెకుల క్షత్రియులు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించండి

తిరుపతి అర్బన్: ప్రశాంతమైన వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించడానికి సమష్టిగా పనిచేయాలని శాసన మండలి ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరినారాయణన్ పిలుపునిచ్చారు. మంగళవారం చిత్తూరు కలెక్టరేట్ నుంచి ప్రకాశం, బాపట్ల, నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, జేసీలతోపాటు డీఆర్వోలు, ఆర్డీఓలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని చెప్పారు. అనంతరం కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి, జేసీ డీకే బాలాజీ, డీఆర్వో శ్రీనివాసరావు, ఆర్డీఓలు కనకనరసారెడ్డి, రామారావు, కిరణకుమార్, చంద్రమునితో కలిసి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్న అధికారులు రెప్రెజంటేషన్ ఆఫ్ పీపుల్ యాక్ట్ నిబంధనలను అర్థం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. మార్చి 1, 9 తేదీలలో రెండు సార్లు ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.

చరిత్రలో నిలిచేలా..నగరం మురిసేలా..!

సాధారణంగా మనుషులు పుట్టిన రోజులు జరుపుకుంటారు. అక్కడక్కడా మూగజీవులకు అరుదుగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తుంటారు. కానీ చారిత్రక నేపథ్యమున్న తిరుపతి నగరం పుట్టిన రోజును ఘనంగా నిర్వహించేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈనెల 24న తిరుపతి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేలా సర్వం సిద్ధం చేస్తున్నారు. ప్రతిఒక్కరూ ఇంటి పండుగగా భావించి తిరుపతి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పిలుపునిచ్చారు.

- 24న తిరుపతి పుట్టిన రోజు వేడుకలు
- టీటీడీ, తిరుపతి కార్పొరేషన్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
- ఇంటి పండుగగా భావించాలని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పిలుపు

సాక్షి, తిరుపతి: పుట్టిన రోజు వేడుకలకు తిరుపతి నగరం సిద్ధమవుతోంది. టీటీడీ, కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. చరిత్రలో నిలిచేలా.. నగరం మురిసేలా ఈ వేడుకలు చేపట్టనున్నట్టు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం తిరుపతి పుట్టిన రోజు ఏర్పాట్లను పరిశీలించారు. పుట్టిన రోజు వేడుకలకు రావాలని నగర వీధుల్లో తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆహ్వానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..



తిరుపతి పుట్టిన రోజు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీషా తదితరులు

రామానుజాచార్యుల స్వహస్తాలతోనే శంకుస్థాపన

1130, ఫిబ్రవరి 24న జగద్గురువైన రామానుజాచార్యుల అమృత హస్తాల మీదుగా తిరుపతికి శంకుస్థాపన చేశారు. రామానుజాచార్యులు నాడు తిరుమల పరిస్థితిని సరిదిద్దడానికి, ఆలయంలో ఉన్న వైఖానస సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే, వాటిని స్థిరీకరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే భగవంతుని ఆలయానికి రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి రామానుజాచార్యులు. రామానుజాచార్యులు మూడు సార్లు తిరుపతి, తిరుమలకు వచ్చారు. ఆయన సమతాభావనకు అంకురార్పణ చేసింది కూడా తిరుమలలోనే. అలాగే ఆలయానికి అర్చకులు దగ్గరగా ఉండాలని భావించారు. అలాగే చిదంబరం నుంచి తీసుకొచ్చిన గోవిందరాజస్వామి విగ్రహాన్ని ఎక్కడైనా ప్రతిష్టిస్తే బాగుంటుందని నిశ్చయించి 1130లో తాను అనుకున్నట్టే విగ్రహాన్ని ప్రతిష్టించి తిరుపతిలో నాలుగుమాడ వీధులకు శంకుస్థాపన చేశారు.

నాడు అలా..నేడు ఇలా..

అప్పట్లో తిరుపతిని బ్రాహ్మణపురంగా, గోవిందరాజపురంగా, రామానుజపురంగా పిలిచేవారు. తర్వాత 1220–40 మధ్య కాలం నుంచి దీన్ని తిరుపతిగా పిలుస్తున్నారు. అందుకు గోవిందరాజస్వామి గుడిలో నిత్యపూజాకైంకర్యం, మంత్ర పుష్పంలో ప్రతిదినం పలికే మంత్రమే సాక్ష్యం. ఈ మంత్రం వేంకటేశ్వరస్వామి ఆలయంలో, గోపురం నిర్మించడానికి పూర్వమే చెక్కబడ్డ శాసనాల్లో తొలి శాసనంగా ఉంది. తిరుపతిలో మనమందరం ఉండడం జన్మజన్మల సుకృతం.

893వ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిద్దాం రండి

'తిరుపతికి పుట్టిన రోజు ఉందని మేము కొత్తగా వెలికితీయలేదు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరునగరికి పుట్టిన రోజు ఉందని తెలిసిన తర్వాత ఆ వైభవాన్ని జరపుకోకపోతే పాపపంకిలం అవుతుందని భావించి గత ఏడాది 892వ పుట్టిన రోజు జరిపాం. ఈ నేపథ్యంలో ఈనెల 24న 893వ పుట్టిన రోజు జరుపుకుందాం. అదేరోజు ఉదయం 8 గంటలకు గోవిందరాజస్వామి గుడి వద్ద వేడుకకు శ్రీకారం చుట్టనున్నాం' అని ఎమ్మెల్యే భూమన తెలిపారు. అనంతరం పెద్ద జీయర్, చిన్న జీయర్ స్వామీజీలకు తిరుపతి పుట్టిన రోజు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, సాహితీవేత్తలు సాకం నాగరాజ, శైలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి వెంకన్న సాక్షిగా
ఎవిస్ హాస్పిటల్స్ వైద్య సేవల విస్తరణ
వాస్కులర్ వైద్యంలో దక్షిణ భారతదేశంలో అగ్రగామి ఎవిస్ హాస్పిటల్స్ (హైదరాబాద్)
డాక్టర్ పి. విజయ్ కుమార్
కరోనా భయం లేని విధంగా
వైద్య సేవలు అందించెదరు.
డాక్టర్ పి. విజయ్ కుమార్
MBBS, DNB, FMAS, DMAS, FAIS.
Varicose veins specialist & Minimal Invasive Surgeon
తేది: 23-02-2023 గురువారం, తిరుపతిలో
ఉ.10.00 గం.ల నుండి సా. 4 గం. ల వరకు
దిగువ హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటారు.
అంకుర హాస్పిటల్
నెం. 19-3-14/యస్, వార్డు నెం. 19, బ్లాక్ నెం.3, పి & టి. కాలనీ, రేణిగుంట రోడ్డు, తిరుపతి.
అపాయింట్‌మెంట్ కోసం
9989527715

అపోలో హాస్పిటల్స్
చెన్నై
Apollo
డా॥ టి.కె. ఆనంద్ M.D, D.M.,
సీనియర్ కన్సల్టెంట్ - మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్
25-02-2023, శనివారం
ఉ॥ 09:30 గం॥ల నుండి మ॥ 01:00 గం॥ల వరకు
కడుపునొప్పి, పిత్తాశయము, క్లోమ సమస్యలు, ఆహార వాహికలో సమస్యలు, కాలేయ సమస్యలు, మూత్రపిండాల సమస్యలు, థైరాయిడ్ సమస్యలు, కాళ్ళ అల్సర్లు, ఉదరంలో సమస్యలు మరియు శరీరంలో అసాధారణ పెరుగుదల, అన్ని క్యాన్సర్ మరియు వాస్కులార్ సమస్యలతో బాధ పడుతున్న రోగులు తమ పేర్ల డాక్యుమెంట్లతో పాటుగా నమోదు చేసుకోవలసినదిగా విజ్ఞప్తి..
అపోలో క్లినిక్
నెం:17 - 111, సుందరయ్య వీధి, చిత్తూరు - 517 001.
అపాయింట్ మెంట్ కొరకు :
9177511066
9177911066 / 9100681066

మార్చి 7న వాచ్‌లు, మొబైల్ ఫోన్ల ఈ-వేలం

తిరుపతి అలిపిరి: తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన వాచ్‌లు, మొబైల్ ఫోన్లను మార్చి 7వ తేదీ రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ- వేలం వేయనున్నారు. ఇందులో వివిధ కంపెనీల వాచ్‌లు, మొబైల్ ఫోన్లు ఉన్నాయి. కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న వాచ్‌లు మొత్తం 22 లాట్లు, మొబైల్ ఫోన్లు 18 లాట్లు ఈ-వేలంలో ఉంచారు. ఇతర వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో కార్యాలయం వేళల్లో, టీటీడీ వెబ్‌సైట్ www.tirumala.org లేదా రాష్ట్ర ప్రభుత్వ పోర్టల్ www.konugolu.ap.gov.inను సంప్రదించగలరు.

ఎర్రచందనం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు చూపుతున్న అటవీ అధికారులు

తిరుపతి అలిపిరి: అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు యాంటి కోచింగ్ స్క్వాడ్ ఎఫ్ఆర్‌వో శంకరయ్య తెలిపారు. మంగళవారం వేకువ జామున ఉదయం 3 గంటలకు వచ్చిన సమాచారంతో రంగంపేట సమీపంలో కాపుకాశామన్నారు. రంగంపేట రామిరెడ్డిగారిపల్లె మార్గంలో దుంగలు మోసుకొస్తూ స్మగ్లర్లు తారసపడినట్లు చెప్పారు. అటవీ అధికారులను గుర్తించి వారు దుంగలు విడిచి పారిపోయారన్నారు. సంఘటనా స్థలంలో పరిశీలించగా 9 ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఆ మేరకు స్మగ్లర్ల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

మెకానిక్ షెడ్డు దగ్ధం

- రూ.3 లక్షలకు పైగా ఆస్తి నష్టం



తగలబడుతున్న మెకానిక్ షెడ్డు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో రహదారి వద్ద ఉన్న మెకానిక్ షెడ్డు మంగళవారం తెల్లవారు జామున దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.3 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్టు సంబంధిత యజమాని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌ఐ శ్రీకాంత్‌తోపాటు పోలీసులు, అగ్నిమాపకశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. పక్కనే ఉన్న కూల్‌డ్రింక్ షాపునకు కూడా మంటలు వ్యాపించినట్టు యజమాని మధు తెలిపారు. ఏవరో కావాలనే పెట్రోల్ పోసి తగలబెట్టారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ సీహెచ్ ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.

APS RTC

టెండరు ప్రకటన

... https://www.apsrtcap.gov.in లో tenders ... APSRTC ...

నెం. 02/122(16)/2023-OPTO(T), తేది: 20-02-2023

సం- ఉప ప్రధాన రవాణా అధికారి, తిరుపతి.

హంస వాహనంపై వీణాపాణి



స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజన సేవ



హంస వాహనంపై ఊరేగుతున్న స్వామి వారు

- ఉదయం చిన్న శేషుడిపై విహారం
- వైభవంగా శ్రీదేవి,భూదేవి నమేత వెంకన్న బ్రహ్మోత్సవాలు

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని తొండమాన్‌పురంలో వెలసిన టీటీడీ అనుబంధాలయమైన శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారు వీణ ధరించి సరస్వతీ రూపంలో హంస వాహనంపై ఆశీనులై గ్రామంలో వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఉత్తమ జ్ఞానానికి హంస సంకేతం. ఈ నేపథ్యంలో వేంకటేశ్వరస్వామి వారు హంస వాహనంపై ఆశీనులై సరస్వతీ రూపంలో భక్తులకు అభయమిచ్చారు. వాహన సేవ ముందు కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, చెక్కభజనలు, కోలాటాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అంతకుముందు ఆలయ ఆవరణలో స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. సాయంత్రం ఊంజల్ సేవ భక్తులను ఆధ్యాత్మిక సాగరంలో ముంచెత్తింది.

ఉదయం పండరీనాథుడిగా..

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, వివిధ రకాల సేవలు, కొలువు, పంచాంగ శ్రవణం, ఆర్జితం, మొదటి గంట, శాత్తుమొర నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లు పాండు రంగ అవతారంలో చిన్న శేషుడిపై ఆశీనులై గ్రామ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

వాహనసేవలో నేడు

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు అయిన బుధవారం స్వామి వారు యోగ నరసింహుడు అవతారంలో సింహ వాహనంపై భక్తులను కటాక్షించనున్నారు.

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు



ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న పేర్నాటి సుస్మితారెడ్డి, కుటుంబ సభ్యులు

చిల్లకూరు: పట్టభద్రుల ఎమ్మెల్సీ కోటాలో నామినేషన్ దాఖాలు చేసేందుకు వెళ్లే ముందుగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి సతీమణి ఏపీ సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పేర్నాటి సుస్మితరెడ్డి మంగళవారం ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి బుధవారం చిత్తూరులో నామినేషన్ దాఖాలు చేయనున్నారు. ఈ క్రమంలో సుస్మితారెడ్డి నామినేషన్ పత్రాలను ముత్యాలమ్మ అమ్మవారి ముందు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరుపై అర్చన చేయించారు.

పాత నేరస్తుల అరెస్టు

- రూ.13.25 లక్షల విలువైన సొత్తు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన తిరుపతి క్రైమ్ ఏఎస్పీ విమల కుమారి



నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఏఎస్పీ విమల కుమారి

తిరుపతి క్రైం : జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు పాత నేరస్తులను, ఓ బాల నేరస్తుడిని అరెస్టుచేసినట్టు జిల్లా క్రైమ్ ఏఎస్పీ విమల కుమారి తెలిపారు. మంగళవారం తిరుపతి క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. తిరుపతి నగరంలో గత మూడు నెలలుగా దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంతో పాత నేరస్తులపై నిఘా ఉంచామన్నారు. ఇదే క్రమంలో క్రైమ్ డీఎస్పీ సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పాత నేరస్తుల కోసం తనిఖీలు చేస్తుండగా మంగళవారం ఉదయం చెరోపల్లి బైపాస్ రోడ్డులో అనుమానాస్పదంగా కనిపించిన సంపత్, జగదీష్, సత్య, మరో బాల నేరస్తుడిని అరెస్టు చేశారన్నారు. విచారణలో సంపత్‌తో కలసి బాలనేరస్తుడు గత మూడేళ్లగా తిరుపతి, తిరుచానూరు, చంద్రగిరి, నాయుడుపేట ప్రాంతాల్లో వరుసగా దొంగతనాలు పాల్పడుతున్నారని తెలిసిందన్నారు. వారిద్దరూ ఇటీవల జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చారన్నారు. తిరిగి ముత్యాలరెడ్డి పల్లి, తిరుచానూరు, చంద్రగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడ్డారని, వీరిపై ఇంటి దొంగతనాల కేసులు, డెకాయిట్ కేసులు కూడా ఉన్నాయని తెలుసుకున్నట్టు చెప్పారు. గత ఆరు నెలల నుంచి జగదీష్, సత్యను కలుపుకుని వీరు దొంగతనాలు పాల్పడుతున్నారన్నారు. సంపత్‌పై పీలేరు పోలీస్ స్టేషన్లో హత్యాయత్నం కేసు కూడా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి రూ.13,25,000 విలువైన 355 గ్రాముల బంగారు, 500 గ్రాముల వెండి వస్తువులు, రూ.80 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసును ఛేదించడంలో సిబ్బంది ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.

టీడీపీలో బ్రాహ్మణులకు ఒరిగిందేమీ లేదు

- వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ తిరుపతి ఆర్గనైజింగ్ కార్యదర్శి



టీడీపీ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: టీడీపీలో బ్రాహ్మణులకు ఒరిగిందేమీ లేదని టీడీపీ తిరుపతి ఆర్గనైజింగ్ కార్యదర్శి హనుమంత్‌రావ్ మండిపడ్డారు. ఇటీవల టీడీపీకి రాజీనామా చేసిన ఆయన తన అనుచరులతో కలిసి మంగళవారం పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనుమంత్‌రావ్ మాట్లాడుతూ టీడీపీలో ఏనాడూ బ్రాహ్మణుల సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఆర్థిక సాయంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో నాగభూషణం, లీలాకృష్ణప్రసాద్, కృష్ణమూర్తి, పి.సతీష్, జయలక్ష్మి, నీలావతి ఉన్నారు.

ప్రేమిస్తున్నానని.. గర్భవతిని చేసి..

- బాలికను మోసగించిన యువకుడు
- పోక్సో చట్టం కింద కేసు నమోదు

సైదాపురం: 15ఏళ్ల బాలికకు 26 ఏళ్ల యువకుడు మాయమాటలు చెప్పి ప్రేమిస్తున్నానంటూ గర్భవతిని చేశాడు. బాలిక ఫిర్యాదు మేరకు మంగళవారం సైదాపురం పోలీసులు నిందితుడిని అరెస్టుచేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మలిచేడు గ్రామానికి చెందిన మందా ప్రసాద్ (26) అనే యువకుడికి పెళ్లయింది. ఏడాది క్రితం అతని భార్య అతన్ని వదిలిపెట్టి పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన ఓ 15 ఏళ్ల బాలికను ప్రేమిస్తున్నానంటూ ప్రసాద్ మాయమాటలు చెప్పి నమ్మించాడు. లోబరుచుకుని లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక గర్భవతి అయ్యింది. తల్లి గుర్తించి బాలికను ప్రశ్నిస్తే అసలు విషయం తెలియజేసింది. దీంతో బాలిక సైదాపురం పోలీసులను ఆశ్రయించింది. నిందితుడిని అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ నాగబాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో రికార్డు అసిస్టెంట్ మృతి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న రికార్డు అసిస్టెంట్ రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందింది. ఈఘటన బాలాయపల్లి మండలంలోని నిడిగల్లు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం.. బాలాయపల్లి మండలం, జయంపు జెడ్పీ ఉన్నత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్ లక్ష్మీదేవి(53), ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై వెంకటగిరికి బయలుదేరారు. నిడిగల్లు గ్రామం వద్ద మోటారుసైకిల్ అదుపుతప్పి పడ్డారు. ఈక్రమంలో లక్ష్మీదేవి తలకు బలమైన గాయం కాగా.. చికిత్స పొందుతూ మృతిచెందింది.


పేదల భూముల్లో 'పచ్చ' గద్దలు



ఆక్రమణకు లోనైన భూములు

నగరి : మండలంలోని ఓజీ కుప్పంలో టీడీపీ నేతలు నారాయణస్వామినాయుడు, సుబ్రమణ్యం ఆక్రమణ పర్వంపై బాధిత రైతులు గొంతువిప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతోనే మీడియా ముందుకు వచ్చినట్లు వారు తెలిపారు. మంగళవారం ఓజీ కుప్పం రైతులు మాట్లాడుతూ టీడీపీ నేతల కబంధ హస్తాల నుంచి తమ భూములను కాపాడాలని విన్నవించారు. బాధితుల కథనం మేరకు.. గత తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామానికి చెందిన అరుణ, చందుకు చెందిన 2.25 ఎకరాలు, మురళి, కన్నెమ్మకు చెందిన 60 సెంట్లు, వెంకటేష్‌కు చెందిన 60 సెంట్లు, సుధాకర్‌కు చెందిన 3 ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. పట్టాదారు పాసుపుస్తకం ఉన్నా, ఆన్‌లైన్‌లో నమోదైనా అప్పటి రెవెన్యూ అధికారులు న్యాయం చేయలేదు. తెలుగు తమ్ముళ్ల బలం ముందు సన్నకారు రైతుల పోరాటం నిలబడలేదు. చివరకు కోర్టు ఆదేశాలు జారీ చేసినా, ఎట్టకేలకు స్పందించిన అధికారులు సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించినా టీడీపీ నేతల దాష్టీకం ముందు నిష్ప్రయోజనంగా మారాయి. దిక్కుతోచక కొట్టుమిట్టాడుతున్న బక్క రైతులు ఇన్నాళ్లకు తమ న్యాయం చేయాలని మళ్లీ గళం విప్పడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై పోలీసులకు సైతం బాధిత రైతుల ఫిర్యాదు చేయడం గమనార్హం.


2016 నుంచి పోరాడుతున్నాం



మాది 60 సెంట్లు ఆక్రమించుకుని టీడీపీ నేతలు మాపైనే దౌర్జన్యం చేస్తున్నారు. 2016 నుంచి మా భూములకోసం పోరాడుతూనే ఉన్నాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహారశైలి వల్ల ఇప్పుడు మాకు న్యాయం జరుగుతుందనే నమ్మకం వచ్చింది. అందుకే ధైర్యంగా బయటకు వచ్చి వివరాలు తెలియజేస్తున్నాం.

\- మురళి, బాధిత రైతు, ఓజీకుప్పం

తప్పకుండా న్యాయం చేస్తాం



బాధిత రైతుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి తప్పకుండా న్యాయం చేస్తాం. ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుని అసలు రైతులకు అప్పగిస్తాం. కబ్జాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం. రైతులు తెలిపిన వివరాల మేరకు సర్వేనంబర్లలోని భూమిని సర్వే చేయిస్తాం.

\- చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్, నగరి

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

■ Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

Real Estate

PLOTS FOR SALE

■ Plots for Sale Tirupati, Tuda Approved Located in Non-Polluting Electronic Hub, Opp. to TCL Company Facing 100 Ft Road is for Sale. Suitable for Commercial Space, Hotel, Shop Rooms, PG Hostel Home Stay etc. ✆ 9440168816, 9440248696.

■ తిరుపతిలో స్థలం అమ్మకం.తుడా అప్రూవల్ కాబడి విమానాశ్రయానికి 28.మీ దూరంలో కాలు ష్యం లేని ఎలక్ట్రానిక్ హబ్‌లో TCL కంపెనీకి ఎదు రుగా 100అడుగులు రోడ్డు ఆనుకొని ఉన్న ప్లాట్లు అమ్మబడును. వాణిజ్య అవసరాలకు P.G హాస్టలుకు, షాపు రూములకు & హోటల్ పెట్టుకోవడానికి అనుకూలం. ✆ 94401 68816, 9440248696.

SHOP FOR SALE

■ చిత్తూరు టౌన్ మెయిన్ రోడ్డులో గుడ్‌విల్ కలిగిన టైల్స్ & శానిటరీ షాపు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి సెల్: 9989543558.

Services

■ మన నరేంద్ర హాస్పిటల్స్‌లో క్యాషలెస్ హెల్త్ స్కీమ్స్, TPA's, Arogya Sahayataha (Excise Dept.,Health & Medical Welfare) AP SPCDCL, AP GENCO,AP TRANSCO & Govt. ఎంప్లాయిస్ ఫ్రీ రీయింబర్స్‌మెంట్లు కలవు. 0877-2223435, 7032081133.

బంగారం కొనబడును

■ బ్యాంక్ మరియు ఫైనాన్స్ కంపెనీలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రాము ధర రూ.5100. సంప్ర: 9700312403, 9398394289.

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888

BUSINESS SERVICE



BUSINESS OFFER

■ HEALTHEEK కంపెనీవారు ఫార్మాస్యూటి, అగ్రి, హోమ్‌కేర్ ప్రోడక్ట్స్ ఏరియావైజ్ స్టాకిస్టు కావలెను. మరియు ఏరియా మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 8500586177

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9084974058

Wanted

■ తిరుపతిటౌన్,మంగళం,తిరుచానూర్,M.R.పల్లి ప్రాంతాలలో అపార్ట్‌మెంట్స్,హోటల్స్,కొత్త కన్స్ట్రక్షన్స్,కాలేజీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను.జీ:10,000.భోజనంఫ్రీ. 9908281928.

■ Wanted Female Accountant Min.3yrs Exp. on GST, Tally, Accounting, MS-Office. Education: MBA Finance, Location: Tirupati, Email: gurappaparameswara@gmail.com, 9741853991, 8123459658.

■ Tele Callers for Banking Process M/F, Age: 32 Y Below, Sal: 9-14K+ Incentive, ✆ Aarna Info Solutions, Tirupati, 7799018495, 9063550569.

■ తిరుమలకు విద్యుత్ బస్సులను నడుపుటకు డ్రైవర్లు కావలెను. Qul: హెవీ లైసెన్స్ (18 నెలలు నిండిన) 8thపాస్, Yasaswi Services, 7386986026, 7396599952, 8977769667.

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రసులు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9058509586

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ కు టెలికాలర్స్, ఆఫీస్ అడ్మిన్ & Door to Door మార్కెటింగ్ చేయుటకు స్త్రీ& పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్‌సెంటివ్స్. 8639857115.

■ We are looking for Experience in Receptionist & Bell Boys for a leading Hotel in Tirupati who have good knowledge in Hotel Front Desk Operation and Good Communication Skills. 9494798787.

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15 వేలు అపైన వరకు జీతం. మరిన్ని వివరాలకు సంప్ర : 78158 11791

■ అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె వాయలపాడు మరియు చిత్తూరులోని మెడ్ ప్లస్ ఫార్మసి కంపెనీ మెడికల్ షాప్ లో పనిచేయుటకు ఫార్మాసిస్ట్ (PCI కలిగిన) D/B/M ఫార్మసీ, మెడికల్ షాప్ లో అనుభవం కల పురుషులు కావలెను. (SSC-Degree) ఫోన్ : 6301851834, 7680005077

■ Required Collection, Tele Callers (Female) for Banking Agency. Fixed Salary + Incentive. Fresh / Expe. ✆ 93464 61777

■ లేపాక్షి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+ భోజనం. జీతం: 20K ఏజెంట్ కమీషన్ 5K. ఫోన్ : 9640800074

■ VIP's ఇంట్లో పేషెంట్స్ చూసుకొనుటకు స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp, Dr, Q:5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995374999

■ ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ మరియు ఫైనాన్స్ అండ్ చిట్‌ఫండ్ కంపెనీలో అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, రికవరీ ఏజెంట్స్ కావలెను. జీతం: 22000/- అపైన, రూమ్+భోజనం ఫ్రీ. ఫోన్ : 9885784184

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని ...

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/- అదనపు లైనుకు రూ. :90/-

CONTACT : 9440166091, 9951602970

కెనరా బ్యాంక్ Canara Bank

(భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్ 2వ అంతస్తు, కెనరా బ్యాంక్ బిల్డింగ్, 7 రోడ్స్, కడప. ✆ 7901626759

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, కడప వారికి ఋణగ్రహీత(లు): (1). మెసర్స్ ఆంధ్రా స్పైస్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నరు: శ్రీ బి. రవిచంద్ర, 2వ పార్ట్‌నర్: బి. శివరామకృష్ణ, డి.నెం. 10-14-580, తిలక్ రోడ్డు, తిరుపతి-517501 (లోన్ అకౌంట్: 31717920000032,31717920000043, 31711400000236), (2). M/s ఆంధ్రా స్పైస్ ఇన్, ప్రొప్రయిటర్: శ్రీ బొల్లు రవిచంద్ర, డి.నెం.19-4-121 బి12, ఎయిర్ బైపాస్ రోడ్డు, తిరుపతి, పిన్‌కోడ్:-517501 (లోన్ అకౌంట్:31719910000391, 31711010004890) మరియు హామీదారు(లు): (1). శ్రీ పట్నం ప్రసాద్, తండ్రి: గురవయ్య పట్నం, ఫ్లాట్ నెం. 104, శ్రీ పాద రేణు అపార్ట్‌మెంట్స్, ఎస్‌వి నగర్, ఎమ్ఆర్ పల్లి, తిరుపతి (ఆంధ్రాస్పైస్ అన్ని అకౌంట్స్‌కు మరియు ఆంధ్రా స్పైస్ ఇన్ అకౌంట్:31719910000391కు హామీదారు). (2). శ్రీ రవిచంద్ర బొల్లు, డి.నెం. 18-1-30, శాంతినగర్, ఖాదీ కాలనీ, తిరుపతి (ఆంధ్రాస్పైస్ అన్ని అకౌంట్స్‌కు హామీదారు), (3) శ్రీ బి. శివ రామకృష్ణ, ఫ్లాట్ నెం. 301, శాంతి-3, సాయి గార్డెన్స్, సీగెహళ్లి వైట్‌ఫీల్డ్, హస్కోట్, మెయిన్ రోడ్డు, కదుగుడి, బెంగుళూరు-560067, కర్ణాటక రాష్ట్రం (ఆంధ్రాస్పైస్ అన్ని అకౌంట్స్‌కు మరియు ఆంధ్రా స్పైస్ ఇన్ అకౌంట్:31719910000391కు హామీదారు), (4) శ్రీ బి.కె. రామచంద్రరావు, తండ్రి: బి.వి. కృష్ణమూర్తి, పాత నెం. 3/74, కొత్త 3-1, కోనేటికట్ట వీధి, తిరుచానూరు-517503 (ఆంధ్రాస్పైస్ ఇన్ అకౌంట్:31719910000391కు హామీదారు), (5). శ్రీ సి. మోహన్ రావు, తండ్రి: సి. అయ్యలస్వామి నాయుడు, 3-19, మిట్టా వీధి, తిరుచానూరు-517503 (ఆంధ్రాస్పైస్ ఇన్ అకౌంట్: 31719910000391కు హామీదారు) వారు చెల్లించవలసిన బకాయి రూ.8,00,42,306.67 + తేది 01.02.2023 నుండి వర్తించు వడ్డీ మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 13-03-2023న "ఎక్కడ ఎలా ఉన్నది" "ఎక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 13-03-2023. ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు

(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్, కడప వారి ఖాతా నెం.209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0007294 కు తేది: 09-03-2023, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు:

ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, తిరుపతి, రెడ్డి & రెడ్డి కాలనీ, ఏరియా నెం.29, వార్డు నెం.13, డోర్ నెం. 10-14-575, టి.ఎస్.నెంలు. 3181 & 3184 నందు మొత్తం 1175.52 చ॥గ॥లలో అవిభాజ్యపు వాటా భూమి 247.46 చ॥గ॥ల వాటాతో అందలి సెంట్రల్ పార్కు కమర్షియల్ కాంప్లెక్స్ మరియు స్టిల్ట్ ఫ్లోరులో 35% కారు పార్కింగ్ ఏరియా కలిగిన కమర్షియల్ స్పేస్/షాపు యావత్తు. హద్దులు: తూర్పు: తిలక్ రోడ్డు, దక్షిణం: ప్రైవేట్ బిల్డింగ్, పడమర: ప్రైవేట్ స్థలం, ఉత్తరం: ప్రైవేట్ స్థలం.

డీడ్ నెం. 997/2014 ప్రకారం బొల్లు శివరామకృష్ణ పేరుసగల కమర్షియల్ స్పేస్/షాప్స్ మొత్తం నిర్మాణపు ఏరియా: స్టిల్ట్ ఫ్లోర్ షాపు నెం. 001: కార్పెట్ ఏరియా: 825 చ॥అ॥లు (మొత్తం 1650 చ॥అ॥లలో), నిర్మాణపు ఏరియా: 1031 చ॥అ॥లు (మొత్తం 2062 అ॥లలో), అవిభాజ్యపు వాటా భూమి: 45 చ॥గ॥లు. మున్సిపల్ డి.నెం. 10-14-575/001 భాగం, హద్దులు: తూర్పు: తిలక్ రోడ్డు ద్వారం, పడమర: సరిహద్దు గోడ మరియు పార్కింగ్ ఏరియా, ఉత్తరం: సరిహద్దు గోడ, దక్షిణం: సరిహద్దు గోడ. మూడవ అంతస్తు, షాపు నెం. 308, కార్పెట్ ఏరియా: 350 చ॥అ॥లు, నిర్మాణపు ఏరియా: 437 చ॥అ॥లు, అవిభాజ్యపు వాటా భూమి: 11.75 చ॥గ॥లు. మున్సిపల్ డి.నెం. 10-14-575/308, హద్దులు: తూర్పు: షాపు నెం. 307 గోడ, పడమర: షాపు నెం. 309 గోడ, ఉత్తరం: ద్వారం మరియు వరండా, దక్షిణం: సరిహద్దు గోడ & శూన్యాకాశం. మూడవ అంతస్తు, షాపు నెం. 309 & 310, కార్పెట్ ఏరియా: 1800 చ॥అ॥లు, నిర్మాణపు ఏరియా: 2250 చ॥అ॥లు, అవిభాజ్యపు వాటా భూమి: 90 చ॥గ॥లు. మున్సిపల్ డి.నెం. 10-14-575/309 & 310, హద్దులు: తూర్పు: షాపు నెంలు. 308, 311 గోడ & లాబీ, పడమర: సరిహద్దు గోడ, శూన్యాకాశం, ఉత్తరం: సరిహద్దు గోడ, శూన్యాకాశం, దక్షిణం: సరిహద్దు గోడ, శూన్యాకాశం. మూడవ అంతస్తు, షాపు నెం. 311, 312, 313 & 313ఎ, కార్పెట్ ఏరియా: 820 చ॥అ॥లు, నిర్మాణపు ఏరియా: 1025 చ॥అ॥లు, అవిభాజ్యపు వాటా భూమి: 23.5 చ॥గ॥లు. మున్సిపల్ డి.నెం. 10-14-575/311 & 312, 313 & 313ఎ, హద్దులు: తూర్పు: సరిహద్దు గోడ, శూన్యాకాశం & మెట్లు, పడమర: షాపు నెం. 310 గోడ, ఉత్తరం: సరిహద్దు గోడ, శూన్యాకాశం, దక్షిణం: ద్వారం & వరండా. మూడవ అంతస్తు, షాపు నెం. 314, కార్పెట్ ఏరియా: 150 చ॥అ॥లు, నిర్మాణపు ఏరియా: 187 చ॥అ॥లు, అవిభాజ్యపు వాటా భూమి: 5.87 చ॥గ॥లు. మున్సిపల్ డి.నెం. 10-14-575/314, హద్దులు: తూర్పు: షాపు నెం. 315 గోడ, పడమర: ద్వారం & వరండా, ఉత్తరం: సరిహద్దు గోడ, శూన్యాకాశం, దక్షిణం: ద్వారం & వరండా. ఐదవ అంతస్తు షాపు నెం. 501 భాగం, కార్పెట్ ఏరియా: 3200 చ॥అ॥లు, నిర్మాణపు ఏరియా: 4000 చ॥అ॥లు, అవిభాజ్యపు వాటా భూమి: 71.34 చ॥గ॥లు. మున్సిపల్ డి.నెం. 10-14-575/501, హద్దులు: తూర్పు: ద్వారం & లాబీ, పడమర: సరిహద్దు గోడ, శూన్యాకాశం, ఉత్తరం: సరిహద్దు గోడ, శూన్యాకాశం, దక్షిణం: సరిహద్దు గోడ, శూన్యాకాశం.

మొత్తం కార్పెట్ ఏరియా 7145 చ॥అ॥లు, నిర్మాణపు ఏరియా 8930 చ॥అ॥లు, అవిభాజ్యపు వాటా భూమి 247.46 చ॥గ॥లతో షట్టర్స్, ఎలక్ట్రిసిటీ వైరింగ్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ మరియు ఎలక్ట్రిసిటీ మీటరు సర్వీస్ నెం. 5553410007 1962, 0817271955 మొ॥నవి

రిజర్వు ధర: రూ. 283.00 లక్షలు ధరావత్తు సొమ్ము: రూ. 28.30 లక్షలు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కడప స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, అధీకృత అధికారి గారి ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 7901626759.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 21.02.2023, ప్రదేశం: కడప

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్